తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
పేజీలు : 08
మంగళవారం
09 ఏప్రిల్ 2024
Follow :

# నన్ను ఓడించాలని కొందరి పన్నాగం

**● యువకులు, పెద్దలు ఒక్కసారి ఆలోచించండి.. ● వంశీచందర్ రెడ్డిని 50 వేల మెజారిటీతో గెలిపించాలి ● కొడంగల్‌లో రేవంత్ రెడ్డి నివాసంలో మండలాలవారీగా సమీక్ష**

**కొడంగల్ ఏప్రిల్08(జనం సాక్షి):** కొడంగల్ సీఎం రేవంత్ రెడ్డి నివాసంలో మండలాలవారీగా కాంగ్రెస్ నాయకులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ కొడంగల్ లో నన్ను ఓడించడానికి కొందరు కలిసి కొడంగల్ పరువు తీయడానికి విశ్వ ప్రయత్నం చేస్తున్నారని కొడంగల్ నియోజకవర్గ యువకులు, పెద్దలు ఆలోచన చేయవలసిన అవసరం ఉందని అన్నారు. కొడంగల్‌లో రేవంత్ రెడ్డిని కింద పడేయాలని చూస్తున్నారు. మెడికల్ కాలేజీ ఇంజనీరింగ్ కాలేజీ వెటర్నర్ కాలేజీ అదేవిధంగా నర్సింగ్ కాలేజీ డిగ్రీ కాలేజీ జూనియర్ కాలేజీ తేవడానికి ప్రయత్నం చేస్తున్నందుకు, 4000 కోట్ల రూపాయలతో నారాయణపేట్ – కొడంగల్ ఎత్తిపోతల పథకంకు ప్రతి ఎకరాకు నీళ్లు అందిస్తున్నందుకు, నన్ను ఓడించడానికి విశ్వప్రయత్నం చేస్తున్నారు.. ఒక్కసారి ఆలోచించండి



అని అన్నారు. ఈ ప్రాంతంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక అపారమైన సున్నపు గనుల ఉంటే వేల కోట్లు పెట్టుబడి పెట్టి సిమెంట్ ఫ్యాక్టరీ చేయడానికి ప్రయత్నం చేస్తున్నందుకా ? 75 ఏళ్లలో కొడంగల్ నియోజకవర్గం ప్రజలను ఎవరు పట్టించుకునే నాధుడు లేదని ఇప్పుడు డీకే అరుణమ్మ నేను బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు అని బయలుదేరింది. కాంగ్రెస్‌లో ఉన్నప్పుడు మంత్రి పదవులు అనుభవించి కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులకు నువ్వు భుజాల మీద గుండె మీద తన్ని బిజెపి పార్టీలోకి వెళ్ళినావు. బిజెపి పార్టీలోకి వెళ్లి నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీరు ఎందుకు అందించలేదని ప్రశ్నించారు. జిల్లాకు సాగులూరు ఎంత అవసరమో నీకు తెలువదా నరేంద్ర మోడీ 10 ఎండ్లు ప్రధానమంత్రి ఉంటే బిజెపి పార్టీలో చేరి జాతీయ ఉపాధ్యక్షురాలు అయ్యావు, కానీ జిల్లా ప్రజలకు నువ్వు చేసింది ఏమి లేదని ధ్వజమెత్తారు. కొడంగల్ నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే పార్టీలకతీతంగా ప్రతి కార్యకర్తలు నాయకులు కష్టపడి పనిచేసి ఎంపి అభ్యర్థి చల్ల వంశీచందర్ రెడ్డిని 50 వేల మెజార్టీతో గెలిపించాలని కొడంగల్ ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి వంశీచందర్ రెడ్డి. కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి. సంపత్ కుమార్, ఎండి యూసుఫ్, నందారం ప్రశాంత్, వివిధ మండలాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**శంకర్పల్లి ఏప్రిల్08(జనంసాక్షి ) :** శంకర్పల్లి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ అధికారి సురేష్ బాబు సూచించారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం శంకర్పల్లిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డీసీఎంఎస్ కొనుగోలు కేంద్రం ఇన్చార్జ్ ప్రవీణ్ రెడ్డి, ఏ ఈ ఓ లు రమ్య, శీల తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి సురేష్ బాబు మాట్లాడుతూ డీసీఎంఎస్ ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదాంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రంలో రైతులు తాము పండించిన వరి ధాన్యాన్ని అమ్ముకోవచ్చని సూచించారు. వరి ధాన్యం గ్రేడ్– 1 రకం రూ.2203, గ్రేడ్ సాధారణ రకం రూ.2183 చొప్పున ప్రభుత్వం ధర నిర్ణయించిందని తెలిపారు. వరి ధాన్యం కోత అనంతరం రైతులు వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి ధాన్యం నాణ్యతను



పరిశీలించిన అనంతరం కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని సూచించారు. రైతులు ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ పుస్తకం, పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్ కాపీలను తమ వెంట తీసుకురావాలని కొనుగోలు కేంద్రం ఇన్చార్జికి వీటిని అందజేసినట్లయితే వరి ధాన్యం డబ్బులు బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు.

### మెడిసిటీ హాస్పిటల్ మేడ్చల్ వారి ఆధ్వర్యంలో

## బాబాగూడలో ఉచిత మెగా వైద్య శిబిరం

**శామీర్ పేట్ (జనం సాక్షి ):** బాబాగూడ గ్రామంలో సోమవారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు . ఈ వైద్య శిబిరంలో బీపీ, షుగర్ పరీక్షలు మరియు కంటి పరీక్షలతో పాటు,చెవి, ముక్కు,గొంతు,వరిబీజము, బీజకుట్టు, గడ్డలు,కనతులు, థైరాయిడ్ గడ్డలు,గర్భ సంచికి సంబంధించిన సమస్యలు, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, చర్మ సమస్యలు, మోకాళ్ళ నొప్పులు, నడుము నొప్పులు, ఊపిరితిత్తుల సమస్యలు చూసి మందులు ఉచితంగా పంపిణీ చేశారు .ఈ వైద్య శిబిరంలో118మందికి షుగర్, బీపీ, టెస్టులు చేసి ,ఆపరేషన్ అవసరము ఉన్న వాళ్ళ 38 మందిని రిఫర్ చేశారు .వీరిని మెడిసిటీ హాస్పిటల్ కు తరలించి ఉచిత ఆపరేషన్లు చేయడం జరుగుతుందని మార్కెటింగ్ ఇంచార్జి కుమార స్వామి పేర్కొన్నారు.ఈ




వైద్య శిభిర కార్యక్రమంలో కార్యదర్శి శ్రీని వాసులు, కారోబార్ రోజా రెడ్డి,డాక్టర్లు రత్నదీప్ ,జీవన్ ,బబిత ,మేఘన మార్కెటింగ్ ఇంచార్జి కుమారస్వామి, నాగార్జున,సత్యనారాయణ, జ్యోష్న ,లు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణలపై వివరణ కోరిన జర్నలిస్టులకు బెదిరింపులు

**చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఎడిటర్స్ అసోసియేషన్ కలెక్టర్‌కు వినతి**

**కీసర, ఏప్రిల్ 08 (జనంసాక్షి) :** మేడ్చల్ జిల్లా కీసర మండలం చీర్యాల గ్రామపంచాయతీ పరిధిలో వ్యవసాయం పంటలు పండించాల్సిన భూముల్లో అక్రమ నిర్మిస్తున్నా షెడ్ల నిర్మాణాలపై వివరణ



కోరిన జర్నలిస్టులను చంపుతానని బెదిరించిన, మాజీ సర్పంచ్ భర్త పై తగిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఎడిటర్స్ అసోసియేషన్ సోమవారం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. వ్యవసాయ భూమిని రెసిడెన్షియల్, కమర్షియల్ భూములుగా కన్వర్ట్ చేయకుండా, యదేచ్ఛగా అక్రమంగా కమర్షియల్ షెడ్‌లను నిర్మిస్తు, ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయాన్ని గండి కొడుతున్నారు. దీనిపై వివరణ కోరిన జర్నలిస్టులను చంపుతానని బెదిరించడాన్ని తెలంగాణ ఎడిటర్స్ అసోసియేషన్ తీవ్రంగా ఖండిస్తున్నది అన్నారు. వ్యవసాయ భూములో నిర్మిస్తున్న షెడ్ల పై గ్రామ పంచాయతీ కార్యదర్శి అనుమతులు లేవని, వీటి నిర్మాణ ఆపమని నోటీసు జారీ చేసినప్పటికీ, నేనెవరి మాట వినను అంటూ నిర్మాణాన్ని కొనసాగిస్తూనే ఉన్నారు. కావున జిల్లా కలెక్టర్ ఈ విషయాలపై విచారణ జరిపించి, అక్రమ కట్టడాలపై వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఎడిటర్స్ అసోసియేషన్ నాయకులు హరిప్రసాద్, సత్యనారాయణ, భూపేంద్ర, అరుణ్ కుమార్, రోజారాణి కలెక్టర్‌ను కోరారు.

## అరిస్టాటిల్ పి.జి కాలేజ్ లో ఉగాది పండగ

**మొయినాబాద్, ఏప్రిల్ 08 (జనంసాక్షి) :** సోమవారం అరిస్టాటిల్ p.g కళాశాలలో విద్యార్థులతో పాటు కళాశాల ప్రిన్సిపాల్బ్ శ్రీనివాస్ రెడ్డి కలిసి ఉగాది పండుగను జరుపుకున్నారు. ఈ తెలుగు నూతన సంవత్సరం అంధరికి శుక సంతోషాలతో ఆయురారోగ్యంతో




సంతోషంగా ఉండాలి అని కోరరు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్.మల్లారెడ్డి, రమేష్, డా.సురేష్, డా.దీప్తి, జి.శ్వేత, డా.కనకారావు, కిషోర్,జ్యోతిక, సోనీ పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ తహసీల్దార్‌లో హెల్ప్ డెస్క్



రాజేంద్రనగర్, ఏప్రిల్ 8 (జనం సాక్షి) : చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ కార్యాలయముగా, తహశీల్దార్ రాజేంద్రనగర్ మండల కార్యాలయం లో ఏర్పాటు చేసినట్లు రిటర్నింగ్ అధికారి 10- చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం కలెక్టర్ కె. శశాంక్ పేర్కొన్నారు. సోమవారం రంగారెడ్డి జిల్లా తహశీల్దార్ కార్యాలయం రాజేంద్ర నగర్ మండలములో అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రెవెన్యూ అధికారి, ఆర్డీవో కె.వెంకట్ రెడ్డి, రాజేంద్రనగర్ తహశీల్దార్ బి. రాములు పాల్గొనగా, కలెక్టర్ శశాంక్ మాట్లాడుతూ తేదీ 10.04.2024 నుండి రాజేంద్ర నగర్ మండల కార్యాలయము నందు హెల్ప్ డెస్క్ ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కలెక్టర్ రాజకీయ పక్షాలకు నామినేషన్ విధానంపై ఎన్నికల ప్రవర్తన నియమావళి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్ర నగర్ బీఆర్ఎస్, ఎంఐఎం, కాంగ్రెస్, సిపిఐ, బీజేపీ, తెలుగు దేశం పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పగడాల శ్రీశైలంకు సన్మానం



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 08 (జనంసాక్షి) : బీజేవైఎం రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ గా నియమితులైన పగడాల శ్రీశైలం ని రంగారెడ్డి జిల్లా కోర్ట్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొండల్ రెడ్డి , ప్రధాన కార్యదర్శి గులగారి కృష్ణ ఎగ్జిక్యూటివ్ టీం న్యాయవాదులు, బిజెపి లీగల్ టీం శాలువా తో సన్మానించి, అభినందనలు తెలిపారు. న్యాయ పరమైన సమస్య పరిష్కారం కోసం పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పామ్ రాజేందర్ రెడ్డి , స్పోర్ట్స్ సెల్ కన్వీనర్ అశోక్ అందెకర్ ,జాయింట్ సెక్రటరీ రాధాకృష్ణ, మహిళా ప్రతినిధి మీనాక్షి, కోశాధికారి కేరిత్ కుమారి, లైబ్రరీ సెక్రటరీ రాములు, ఎగ్జిక్యూటివ్ మెంబెర్ ప్రవీణ్ కుమార్, బీజేవైఎం రాష్ట్ర నాయకులు, న్యాయవాది జరుపుల విజయ్ నాయకులు బిజెపి లీగల్ టీం దర్శన్ గద్వాల, నర్సింగ్, శ్రీకాంత్ పోరెడ్డి, చుంచు బాల్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి,నరేష్,నగేష్, కిరణ్ జిల్లా కోర్ట్ న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు.

# బూత్ అధ్యక్షులే పార్టీలో సుప్రీం

చేవెళ్ల ఎంపీగా కేవీఆర్ విజయం ఖాయం

అందెల శ్రీరాములు వ్యాఖ్యలు

మహేశ్వరం, ఏప్రిల్ 8 (జనం సాక్షి) : ప్రతీ కార్యకర్తకు, ఓటరుకు, పార్టీకి అనుసంధానంగా ఉండేది ఒక్క బూత్ అధ్యక్షుడే అన్నారు మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్చార్జి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు యాదవ్. ఇవాళ రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలంలో జరిగిన చేవెళ్ల పార్లమెంట్ బూత్ అధ్యక్షుల సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రివర్యులు గంగాపురం కిషన్ రెడ్డి గారులి హాజరయ్యారు. ఈ సందర్భంగా అందెల శ్రీరాములు మాట్లాడుతూ... ఎమ్మెల్యేలుగా ఓడినా ఎంపీని గెలిపించుకుంటే పార్టీకి, మనకు విలువ ఉంటుందన్నారు. 10 ఏళ్ల పాలనలో ప్రధానమంత్రి మోడీజీ ఎలాంటి అవినీతి లేకుండా పాలించారో... కొండా విశ్వేశ్వర్ రెడ్డి సైతం మచ్చ లేని నాయకులని కొనియాడారు.

# హ్యాట్రిక్ ప్రధాని మోదీ

- జూన్ 8 లేదా 9న ప్రమాణ స్వీకారం చేస్తారు : కిషన్ రెడ్డి




మొయినాబాద్, ఏప్రిల్ 08 (జనం సాక్షి) : హ్యాట్రిక్ ప్రధానిగా మోదీ జూన్ 8 లేదా 9నప్రమాణ స్వీకారం చేస్తారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. దేశం కోసం, అభివృద్ధి కోసం ఓటు వేయాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. భారత దేశ గౌరవాన్ని పెంచడం కోసం ఓటెయ్యాలన్నారు. మోదీ ప్రధాని అయ్యేవరకు దేశం ఎలా ఉండేది? ఇప్పుడు ఎలా ఉందో ఆలోచించాలన్నారు. ఈ మేరకు ఆయన సోమవారం చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ బూత్ స్థాయి నేతల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. "పదేళ్లకు ముందు దేశంలో ఉగ్రవాదం, మత కల్లోలాలు ఉండేవి. మేము వచ్చాక బుల్డోజర్ ప్రభుత్వం వచ్చింది. గతంలో కీలు బొమ్మలాంటి ప్రధాని ఉండేవారు. ప్రధానిగా మోదీ ప్రపంచలో నంబర్ వన్‌గా నిలిచారు. పదేళ్లకు ముందు అన్ని వస్తువులు విదేశాల నుంచి వచ్చేవి. మోదీ వచ్చాక చిన్న పిల్లల బొమ్మల నుంచి చంద్రయాన్ వరకు మనమే తయారు చేస్తున్నాం. రక్షణ శాఖ ఉత్పత్తులను ప్రపంచానికి ఎగుమతి చేస్తున్నాం. మన్మోహన్ సింగ్ పదేళ్ళ పరిపాలించారు. కాంగ్రెస్ హయాంలో పదిహేను రోజులకో కుంభకోణం జరిగేది. వందల, వేల కోట్ల రూపాయలను కాంగ్రెస్ హయాంలో దోపిడీ చేశారు. గత పదేండ్ల బీజేపీ పాలనలో ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం చేయలేదు"అని కిషన్ రెడ్డి వివరించారు.కాంగ్రెస్ వస్తే జిన్నా రాజ్యాంగం.. బీజేపీ పుట్టిందే ఆర్టికల్ 370కి వ్యతిరేకంగా అని కిషన్ రెడ్డి తెలిపారు. "బీజేపీ చేసిన అభివృద్ధికి.. కాంగ్రెస్ చేసిన అభివృద్ధికి నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉంది. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆర్టికల్ 370తొలగిస్తామని చెప్పాం.. చేశాం. జమ్మూ కశ్మీర్‌లో జిన్నా రాజ్యాంగాన్ని తొలగించి.. అంబేద్కర్ రాజ్యాంగాన్ని తెచ్చాం. మళ్లీ జిన్నా రాజ్యాంగాన్ని తెస్తామని రాహుల్ గాంధీ చెప్తున్నాడు. లవ్ జిహాదిని చట్టపరం చేస్తామని చెప్తున్నారు. మీ ప్రభుత్వంలో.. పోలీస్ శాఖలో లవ్ జిహాదిని కాపాడే విభాగాన్ని ఏర్పాటు చేశారా" అంటూ రేవంత్ రెడ్డిని ఆయన ప్రశ్నించారు. త్రిపుల్ తలాక్ తీసేసి ముస్లిం ఆడబిడ్డలను రక్షించామని కిషన్ రెడ్డి గుర్తు చేశారు.

**హిందూ వ్యతిరేక మేనిఫెస్టో..**

కాంగ్రెస్ మేనిఫెస్టో హిందూ వ్యతిరేక మేనిఫెస్టో అని కిషన్ రెడ్డి ఆరోపించారు. "స్వాతంత్రం రాకముందు ఉన్న ఆలోచనతోనే కాంగ్రెస్ పార్టీ ఉంది. జీఎస్టీని రద్దు చేస్తాం.. కుంభకోణాలను ఎంకరేజ్ చేస్తాం అంటున్నారు. తెలంగాణకు అనేక హామీలను తుక్కుగూడ నుంచి రాహుల్ ఇచ్చారు. రాష్ట్రానికి మీరిచ్చిన గ్యారెంటీలు ఎంత వరకు అమలు చేశారు.. చెప్పండి.? రుణమాఫీ ఎంత వరకు చేశారు.? డిసెంబర్ లో రుణమాఫీ చేస్తామని రేవంత్ రెడ్డి చెప్పాడు. నిధులు ఎక్కడ నుంచి తెస్తారో చెప్పాలి.? ఎకరానికి రూ.15 వేలు ఎక్కడికి పోయినయ్? మీ గ్యారంటీలు ఎక్కడికి పోయినయ్.? బస్సులల్ల తిరిగితే అన్నీ ఇచ్చాం అనుకోండి అంటున్నారు. ఆర్టికల్ 370 రద్దు చేస్తామని మేము చెప్పాం.. చేసి చూపాం. ఇది మోదీ గ్యారెంటీ. అనేక పోరాటాల తర్వాత అయోధ్యలో రామ మందిరాన్ని కట్టుకున్నాం.. మోదీ హయాంలో రామ మందిరం పూర్తయ్యింది.. కాంగ్రెస్ పార్టీ సెక్యులరిజం పేరుతో హిందూ దేవాలయాన్ని ధ్వంసం చేశారు.. దేవాలయాన్ని ధ్వంసం చేస్తుంటే కాంగ్రెస్ పార్టీ చూస్తూ కూర్చుంది.. అయోధ్య ఆలయాన్ని జవహర్ లాల్ నెహ్రూ అడ్డుకున్నాడు.. వల్లభాయ్ పటేల్ అయోధ్యను కాపాడుదాం అంటే నెహ్రూ ఆపాడు" అని కిషన్ రెడ్డి తెలిపారు.

# అత్యంత మహిమాన్వితురాలు కట్ట మైసమ్మ తల్లి

ఆలయంలో కొలువైన అమ్మవారికి ప్రత్యేక పూజలు

ఆలయ ప్రాంగణంలో అన్నవితరణ కార్యక్రమం



తాండూరు ఏప్రిల్ 8(జనంసాక్షి) : కోరిన కోరికలు తీర్చి కొంగుబంగారంగా విరాజిల్లుతున్న శ్రీ కట్ట మైసమ్మ ఆలయంలో అమావాస్యను పురస్కరించుకుని ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సోమవారం తాండూరు పట్టణం పాత కుంట ఆదర్శనగర్ లో వెలసిన శ్రీ కట్ట మైసమ్మ ఆలయంలో సోమవతి అమావాస్యని పురస్కరించుకొని భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్కవిట్టల్ నాయక్ హాజరై ప్రారంభించారు. ఈ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ సేద్ద నిర్మాణంకోసం రూ లక్ష లక్ష 14 వేల రూపాయలు అందజేశామని తెలిపారు.అన్ని దానాలలో కెల్లా అన్నవితరణ గొప్పదన్నారు. గత 16 నెలలుగా ప్రతి అమావాస్యని పురస్కరించుకొని అమ్మవారి ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్న వితరణ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్న అల్లంపల్లి ప్రకాష్, కుజల నర్సింలు కుటుంబ సభ్యులను ఆయన అభినందించారు. సోమవారం అమావాస్య రావడం అత్యంత శక్తివంతమైనదని అన్నారు. అమావాస్య రోజు అమ్మవారిని దర్శించుకుంటే కోరిన కోరికలు తీరుతాయని వెల్లడించారు. నియోజకవర్గ ప్రజలపై అమ్మవారి ఆశీస్సులు నిరంతరం ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. నియోజకవర్గ రైతులకు, ప్రజలకు, తన అభిమానులకు శ్రీ క్రోధినామ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సుధాకర్, ,గోశాల సభ్యులు గాండ్లశివరాజ్ ,గోపాల కృష్ణ, ప్రకాష్ కుటుంబ సభ్యులు.ఆలయ అర్చకులు చంద్రకాంత్ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# పదవి మీద వ్యామోహం ఉన్నవాళ్లే పార్టీలు మారుతారు

## ఉప్పల్ బిఆర్ఎస్ ముఖ్య నేతల ఆత్మీయ సమావేశం



**కాప్రా, ఏప్రిల్ 8 (జనంసాక్షి) :**

ఉప్పల్ నియోజకవర్గంలోని టిఆర్ఎస్ ముఖ్య నేతలు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం సోమవారం కీసర మండలం లోని ఒక ఫామ్ హౌస్ లో నిర్వహించారు. కార్యక్రమానికి టిఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి లోక్సభ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, ఉప్పల్ నియోజకవర్గ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి దుర్గా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ.. మల్కాజ్గిరి లో బిఆర్ఎస్ పార్టీ గెలవడం ఖాయం అన్నారు, భారీ మెజారిటీతో రాగిడి లక్ష్మారెడ్డి గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు, మల్కాజ్గిరి పార్లమెంట్ స్థానాన్ని గెలిచి పార్టీ అధినాయకులకు కానుకగా ఇవ్వాలని ప్రతిజ్ఞ చేశారు, బూతు స్థాయి నుండి ఇంటింటికి తిరుగుతూ కలిసికట్టుగా ప్రచారం చేసి రాగిడి లక్ష్మారెడ్డి ని గెలిపించాలని లక్ష్మారెడ్డి విజ్ఞప్తి చేశారు, అదేవిధంగా సోషల్ మీడియా వేదికగా ప్రతి ఒక్కరూ చురుగ్గా పనిచేసే లక్ష్మారెడ్డి గెలుపుకు బాటలు వేయాలన్నారు. ఎన్నికల ప్రచార షెడ్యూల్ త్వరలో ప్రకటిస్తామన్నారు. పదవి మీద వ్యామోహం ఉన్నవాళ్లే పార్టీలు మారుతున్నారని సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి చేశారు, ఉప్పల్ నియోజకవర్గ అన్ని విధాల అభివృద్ధి చెందాలంటే రాగిడి లక్ష్మారెడ్డి మల్కాజిగిరి ఎంపీ గా గెలవాలన్నారు, టిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సోమశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. కాంగ్రెస్ బిజెపి పార్టీల అభ్యర్థులు స్థానికేతరులని వాళ్లకు ఈ ప్రాంతం పై అవగాహన లేదని రాగిడి లక్ష్మారెడ్డి ధ్వజమెత్తారు, ఈ ప్రాంతం బిడ్డగా తనను గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని రాగిడి లక్ష్మారెడ్డి కార్యకర్తలను ఉద్దేశించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ప్రభుదాస్ దేవేందర్ రెడ్డి గ్రేటర్ నాయకులు సాయి జన్ శేకర్ మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అన్నీ దానలో కంటే అన్నదానం గొప్పది

## యువజన కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి

**మహేశ్వరం, ఏప్రిల్ 8 (జనంసాక్షి) :**



అమావాస్య రోజున అన్నదానం చేయడం ద్వారా ఎన్నో జన్మల పుణ్యం లభిస్తుందని రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డిఅన్నారు. మహేశ్వరం నియోజకవర్గం, ఆర్కే పురం డివిజన్ పరిధిలోని యాదవ నగర్ లోని శ్రీ కృష్ణ దేవాలయంబి ఆవరణ లో అమావాస్య సందర్భంగా రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ, ఆర్కే పురం డివిజన్ ఆర్య వైశ్య సంఘం సంయుక్త ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జిహెచ్ఎంసి పారిశుద్ధ మహిళా కార్మికులకు చీరల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నీ దానలో కంటే అన్నదానం గొప్పదని తెలియజేశారు. ప్రతి అమావాస్య రోజున ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వేలాది మందికి అన్నదానం చేయడం గొప్ప విషయమని అన్నారు. ఆర్య వైశ్య సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి సహకరించిన శ్రీ కృష్ణ మందిరం కార్యవర్గ సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు తాడేపల్లి వెంకటేషం గుప్త, శ్రీ కృష్ణ దేవాలయం ఛైర్మెన్ యాదగిరి రెడ్డి, ఆర్కే పురం డివిజన్ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు ప్రొద్దటూరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిలు మాడిశెట్టి నాగేంద్రయ్య గుప్త, పూరె శ్రావణ్ కుమార్ గుప్త, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఉప్పల బాల శ్యామ్ గుప్త, ఎన్టీఆర్ నగర్ ఆర్య సంఘం యూత్ అధ్యక్షులు వేణుగోపాల్, డివిజన్ ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలన వద్దు.. బిఆర్ఎస్ పాలనే ముద్దు

**13న చలో చేవెళ్ల కార్యక్రమం విజయవంతం చేయండి**

**బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పంజుగుల శ్రీశైల్ రెడ్డి**

**జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజు గౌడ్**



**తాండూరు ఏప్రిల్ 8(జనంసాక్షి) :** వంద రోజుల కాంగ్రెస్ పాలనలో ప్రజలు విసుగు చెందారని కాంగ్రెస్ పాలన వద్దు బిఆర్ఎస్ పాలనే ముద్దు అంటున్నారని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పంజుగుల శ్రీశైల రెడ్డి అన్నారు. సోమవారం తాండూరు పట్టణం మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం అయ్యారు. కులం పేరుతో మతం పేరుతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీ వందరోజుల పాలనో చేసింది ఎమిలేదన్నారు. బిఆర్ఎస్ 10ఎల్లపాలనలో రాష్ట్రం అబివృద్దిలో నిలిచిందన్నారు. కాంగ్రెస్ మూడు నెలల పాలనలో 299మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. 96కులాలను ఏకం చేసిన ఘనత కాసాని జ్ఞనేశ్వర్ కే దక్కిందన్నారు. అందుకే బిఆర్ఎస్ చెవేళ్ల ఎంపి అభ్యర్థిగా కేసీఆర్ తీసుకోచ్చారని తెలిపారు. మల్కాజిగిరి లో సునితమహేంద ర్ రెడ్డి ఓటమిపాలు తప్పదన్నారు. రంజిత్ రెడ్డిని చిత్తుగా ఓడిస్తామన్నారు. కాసాని జ్ఞనేశ్వర్ ను అదికమేజార్టీతో గెలుపించుకుం టామన్నారు. పార్టీ పీరాహించిన నాయ కులకు ఓటమిపాలవు తారని అన్నారు. ప్రజలు కేసీఆర్ పాలన కోరుకుంటున్నారు. తుక్కుగూడలో ఇచ్చిన హామీలను నేరవేర్చడం లేదన్నారు. అబద్దాల పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతుల పట్ల చిన్న చూపు తగదన్నారు. నేరవేరని హామీలతో కాంగ్రెస్ మోసంచేశారు. మోస పూరిత కాంగ్రెస్ పాలనకు రోజులు దగ్గర పడ్డాయన్నారు. చేవేళ్లపార్లమేంట్ లో బిఆర్ఎస్ జెండా ఎగురవేస్తామన్నారు. కాంగ్రెస్ అబద్దనికి బిఆర్ఎస్ అబివృద్ది నడుమ ఎంపి ఎన్నికలు నడుస్తున్నాయన్నారు. బిజేపి, కాంగ్రెస్ పార్టీలు ఒక్కటే అన్నారు. 13న బిఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్,మాజీ మంత్రి కేటీఆర్, కాసాని చేవెళ్ల కు వస్తున్నారు. బిఆర్ఎస్ పార్టీ చేవేళ్లపార్లమేంట్ ఎంపి అభ్యర్థి కాసాని జ్ఞనేశ్వర్ ముదిరాజ్ కు 80వేల మేజారీ అందజేస్తామన్నారు. తాండూరు నియోజకవర్గంలో కోండవిశ్వేర్ రెడ్డి చెసింది ఎమిలేదన్నారు. చేవెళ్ల లో 13న నిర్వహించే బారి బహిరంగ సభ ను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అప్పూ (నయూం), తాండూరు మండల అధ్యక్షులు వీరేందర్ రెడ్డి, యాలాల మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి. బషీరాబాద్ మండల అధ్యక్షులు సర్సిరెడ్డి, సీనియర్ నాయకులు పట్లోళ్ల నర్సింలు, శ్రీనివాస్ చారి, మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, పాండురంగా రెడ్డి, కృష్ణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పరిష్కారం ఎక్కడ ఎంపిడిఓ గారూ..!

**రాకొండలో పడకేసిన పారిశుధ్యం.. పట్టించుకోని అధికారులు**



**దోమ ఏప్రిల్ 09( జనం సాక్షి) :** దోమ మండల పరిధిలోని రాకొండ గ్రామ పంచాయతీ పరిధిలో గత కొన్ని రోజులుగా త్రవ్విన గుంతను నేటికీ పూడ్చని అధికారులు. ఒక వైపు తమరు పత్రికా మిత్రులు గ్రామాలలో ఎలాంటి సమస్య ఉన్న నా దృష్టికి తెస్తే రెండు రోజులలో పరిష్కారం చేస్తామని హామీ ఇస్తున్నారు. కానీ క్షేత్ర స్థాయిలో గ్రామ పంచాయతీలకు సంభందించిన అధికారులు నిద్రా వస్థలో ఉన్నట్టా మరి ? ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరించే ఆలోచనతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ కార్యదర్శులను నియమిస్తే వారు నిర్వహిస్తున్న విధులు ఏంటి ? గ్రామాలలో నెలకొన్న సమస్యలను మండల అధికారులే పరిష్కరిస్తే గ్రామ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు నిర్వహిస్తున్న విధులు ఏంటని గ్రామ ప్రజలు అంటున్నారు. ఇకనైనా స్పందించి సమస్య పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు పేర్కొన్నారు.

# జిల్లా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్08(జనంసాక్షి):** రంగారెడ్డి జిల్లా ప్రజలకు కలెక్టర్ శశాంక ఉగాది పర్వదిన శుభాకాంక్షలుతెలియజేశారు. శ్రీ క్రోధి నామ సంవత్సరంలో జిల్లా ప్రజలందరికి శుభాలు చేకూరాలని ఆకాంక్షించారు. తెలుగు నామాది నూతన సంవత్సరం ప్రజలందరి జీవితాల్లో ఆనందోత్సాహాలు నింపాలని మనసారా కోరుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఉగాది పండగను ఇంటిల్లిపాది ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని అభిలషించారు. ప్రస్తుత శ్రీ క్రోధి నామ సంవత్సరంలో జిల్లా మరింత ప్రగతిసాధించాలని, అన్ని వర్గాల ప్రజలు సుఖః సంతోషాలు, ఆనందోత్సాహాలతో జీవించాలని ఆకాంక్షించారు.

# గురుకుల పాఠశాల, కళాశాలలో బోధించుటకు అతిథి ఉపాధ్యాయులు దరఖాస్తులు

**తాండూరు ఏప్రిల్ 8(జనంసాక్షి)** తెలంగాణ గురుకుల పాఠశాల మరియు కళాశాలలో బోధించుటకు అతిథి ఉపాధ్యాయులు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలంగాణ గురుకుల బాలికల పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపాల్ .కే.శ్రీదేవి తెలిపారు. 2024-2025 విద్యా సంవత్సరమునకు గాను తెలంగాణ గురుకుల పాఠశాల మరియు కళాశాల (బాలికలు), సంస్థలో బోధనకు అతిథి ఉపాధ్యాయుల కొరకు (తాత్కాలిక ప్రతిపాదిక) నియామకాలు చేపడుతున్నట్లు ప్రిన్సిపాల్ .కే.శ్రీదేవి తెలిపారు. కాలేజీ కి సంబందించిన భౌతిక శాస్త్రము మరియు రసాయన శాస్త్రము ఆంగ్ల మధ్యములో బోదించుటకు గాను ఆసక్తి గల అభ్యర్థుల నుండి దరఖాస్తులకు స్వీకరించటం జరుగుతుంది. దరఖాస్తులకు తేదీ 08.04.2024 నుండి 15.04.2024 వరకు టి.ఎస్.ఆర్ పాఠశాల, మరియు కళాశాల లో దరఖాస్తులు చేసుకోగలరని విజ్ఞప్తి చేశారు. పూర్తి వివరాలకు తెలంగాణ బాలికల పాఠశాల మరియు కళాశాల పని వేళల్లో సంప్రదించాలని కోరారు.

# శ్రీ క్రోధినామ తెలుగు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**నూతన తెలుగు సంవత్సరంలో ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగును నింపాలి**

**మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పట్లోళ్ల దీప నర్సింహులు**

**తాండూరు ఏప్రిల్ 8(జనంసాక్షి) :** శ్రీ క్రోధినామ తెలుగు నూతన సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరికీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ .పట్లోళ్ల దీప నర్సింహులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని,నూతన సంవత్సరం అందరి జీవితాల్లో నూతన వెలుగులు ప్రసాదించాలని కోరారు. షడ్రుచుల సమ్మేళనం సంబరాల సూర్యోదయం, పంచాంగ శ్రవణం,వసంత కోయిల గానంతోపాటు వచ్చేదే తెలుగు వారి పండగ ఉగాది అన్నారు. ఈ నూతన తెలుగు సంవత్సరంలో ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త ఆశలు ,ఆశయాలు ,ఆలోచనలతో నవ వసంతం ఆనందమయం కావాలని ఆశిస్తూ కోట్లాదిమంది తెలుగు ప్రజలందరికి శ్రీక్రోధి నామ తెలుగు నూతన సంవత్సర ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.